క్లుప్తంగా

అనర్హుల ఇంటి పట్టాలను రద్దు చేయండి



జేసీకి వినతిపత్రం ఇస్తున్న ప్లంబర్స్, ఎలక్ట్రిషియన్ కార్మికులు

ధర్మవరం రూరల్: పట్టణంలోని 650–2 సర్వే నంబర్‌లో అనర్హులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేయాలని ప్లంబర్స్, ఎలక్ట్రీషియన్స్ యూనియన్ కార్మికులు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ను కోరారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ధర్మవరం మార్కెట్‌యార్డ్‌లోని ఈవీఎంల గోదామును ఆర్డీఓ మహేష్, తహసీల్దార్ నటరాజ్‌తో కలిసి తనిఖీ చేశారు. విషయం తెలుసుకున్న కార్మికులు అక్కడికి వెళ్లి జేసీకి వినతిపత్రం అందజేశారు. అనర్హులకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను రద్దు చేసి అర్హత ఉన్న కార్మికులకు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధ, ఏఐటీయుసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సీపీఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి కుమార్, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

బలిజ కల్యాణ మండపం ప్రెసిడెంట్‌గా జరీ సుబ్రహ్మణ్యం



ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

ధర్మవరం రూరల్: పట్టణంలోని బుగ్గా పెద్ద పెద్దన్న, రోషమ్మగార్ల బలిజ కల్యాణ మండపం కమిటీ ప్రెసిడెంట్‌గా జరీ సుబ్రహ్మణ్యంను ఎన్నుకున్నారు. శుక్రవారం బలిజ కళ్యాణ మండపంలో ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో కమిటీ మెంబర్లు యంబా లింగన్న, ఏరే శ్రీనివాసులు, గాండ్ల మహేష్, శాగా సురేష్, అంబారపు శ్రీనివాసులు, సోలిగాళ్ల చిన్న వెంకటేశులు, సంకు పవన్‌కుమార్, కొండమీద రాయుడు, దండు చలపతి, సత్రశాల అశ్వర్థ, పాగాల అశ్వర్థనారాయణ, రుద్రారవి, పుట్లూరి నరసింహులు, రవి, శ్రీనివాస్, కుమ్మర సుబ్రమణ్యం, గుద్దిటి మురళీ, గుద్దిటి అరవింద్‌బాబు, లక్ష్మీనారాయణ, గోపాల్, పద్మరాజా తదితరులు పాల్గొన్నారు.

దోమలు ప్రబలకుండా జాగ్రత్తపడాలి



తాడిమర్రిలో తొట్టెలోని నీటిని పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

తాడిమర్రి: వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో దోమలు ప్రబలకుండా జాగ్రత్త పడాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. స్థానిక బీసీ కాలనీలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. నీటి తొట్టెల్లో నీటిని పారబోయించి డ్రై డే ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

పట్టు జారుతోంది!

- మల్బరీకి తెగుళ్ల బెడద
- మార్కెట్‌లో లేని గిట్టుబాటు ధర
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- పంట సాగుపై ఆసక్తి చూపని రైతులు



పట్టు పురుగులకు ఆకు వేస్తున్న మహిళా రైతు



సామచేనుబైలు వద్ద సాగు చేసిన మల్బరీతోట

గాండ్లపెంట: కదిరి నియోజవకర్గంలో ఒకప్పుడు మల్బరీ సాగు పెద్ద ఎత్తున సాగేది. స్థిరమైన ఆదాయం, తక్కువ పెట్టుబడికి తోడు ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇవ్వడంతో రైతులు పంట సాగుకు మొగ్గు చూపేవారు. అయితే ఇదంతా గతం. ఇప్పుడు రైతులు మల్బరీ సాగుపై ఆసక్తి చూపడం లేదు. తెగుళ్ల బెడద ఎక్కువ కావడం, మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పంటపై ఆశలు వదిలేసుకుంటున్నారు. కొద్దిమంది రైతులు మాత్రమే పంట సాగు చేస్తున్నారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం దాదాపు 400 ఎకరాల్లో మాత్రమే పంట సాగువుతోంది.

బైవోల్టిన్ మేలు..

పట్టులో బైవోల్టిన్, సీఎస్ఆర్ రకాలు ఉన్నాయి. ఇందులో బైవోల్టిన్ రకం తెల్లగూళ్లకు గిట్టుబాటు ధర ఉంటుంది. ఈ రకం పట్టు సాగుకు నిర్వహణ లోపం ఉండకూడదు. మంచి ఉష్ణోగ్రత, సకాలంలో మేత వేస్తూ ఉంటే నాణ్యమైన గూళ్లు వస్తాయి. 100 గుడ్లకు 80 కిలోల గూళ్లు వస్తాయి. కిలో రూ.800 ధర పలికితే రైతుకు ఖర్చు రూ.20 వేలు పోనూ దాదాపుగా రూ.50 వేల ఆదాయం వస్తుంది. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో ఈ రకం గూళ్లకు సరైన ధర రావడం లేదు.

పంటపై తెగుళ్ల దాడి..

మల్బరీ పంటకు ఆకుమచ్చ, ఎర్రనచ్చు, బూడిద తెగుళ్ల దాడి చేస్తున్నాయి. దీంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చేస్తున్నాయి. దీంతో రైతులు మల్బరీ సాగు అంటేనే హడలిపోతున్నారు. ఇక ప్రభుత్వం రైతులకు గతంలో కిలోకు రూ.50 ఇన్సెంటివ్‌తోపాటు సబ్సిడీపై మందులు ఇచ్చేది. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సహకాలు అందకపోవడంతో రైతులు మల్బరీ కాకుండా ఇతర వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు.

గిట్టుబాటు కావడం లేదు



ఇంటిల్లిపాది కష్టపడినా గిట్టుబాటు కావడం లేదు. గతంలో రైతులకు సబ్సిడీపై మందులు, పట్టుగూళ్లకు కిలోకు రూ.50 చొప్పున ఇన్సెంటివ్ ఇచ్చేవారు. ప్రభుత్వం రైతులకు మందులు, ఇన్సెంటివ్ ఇవ్వడం లేదు. పట్టుగూళ్ల కిలో రూ.300 నుంచి రూ.400 లోపే ధర పలుకుతున్నాయి. దీంతో రైతులు పట్టుసాగుపై ఆసక్తి చూపడంలేదు.

– రైతు భాస్కర్‌రెడ్డి, సామచేనుబైలు

తెగుళ్లు ఆశిస్తున్నాయి



మల్బరీ ఆకు తోటలకు తెగులు ఆశించడంతో పట్టుగూళ్లు ఆశించిన నాణ్యత రావడంలేదు. వాతావరణ మార్పుల వల్ల ఉష్ణోగ్రత పెరిగినా పంట నష్టపోవాల్సి వస్తుంది. ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వడంతోపాటు గిట్టుబాటు ధర కల్పించాలి.

– గోపాల్, పత్రవాండ్లపల్లి

సాంకేతికతతో సాగు చేయాలి

రైతులు మారుతున్న సాంకేతికతతో పట్టుసాగు చేస్తే మంచి ఫలితం ఉంటుంది. అయితే రైతులు టమాట ఇతర వాణిజ్య పంటలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. మంచి వాతావరణ పరిస్థితులు కల్పించి నాణ్యమైన పట్టుగూళ్ల ఉత్పత్తి చేస్తే తప్పక గిట్టుబాటు ధర లభిస్తుంది.

– డాక్టర్ వెంకటస్వామినాయక్, సెరికల్చర్ ఏడీ

ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి



అనుబంధ సంఘాల అధ్యక్షులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ఓడీచెరువు: వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలోని పార్టీ కార్యాలయంలో ఓడీచెరువు మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల అధ్యక్షులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాబోయే కాలంలో జగనన్న పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేస్తారని, ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పోరాడాలన్నారు. అనంతరం యువజన విభాగం మండలాధ్యక్షుడు శిరగం హరినాథరెడ్డి, మహిళా విభాగం సుకన్య, రైతు విభాగం ఎం. అశ్వర్థరెడ్డి, బీసీ సెల్ డి.కేశవ, ఎస్టీ సెల్ రమేష్‌నాయక్, ఎస్సీ సెల్ యల్లేశ్వర, మైనారిటీ సెల్ బాబ్జాన్, క్రిష్టియన్ సెల్ బాలరాజు, విద్యార్థి విభాగం చరణ్‌రెడ్డి, పంచాయతీ రాజ్ జగన్‌మోహన్ చౌదరి, ఆర్టీఐ కె. భాస్కర్ రెడ్డి, వలంటీర్ విభాగం సి.హరినాథ్, చేనేత విభాగం బి.ఉమాపతి, వాణిజ్య విభాగం పి. బయపరెడ్డి, ట్రేడ్ యూనియన్ పి.రఫి, అంగన్‌వాడీ స్వర్ణలత, కల్చరల్ సురేష్, సోషల్ మీడియా కె.నరేష్, దివ్యాంగుల విభాగం మల్లిరెడ్డి, పబ్లిసిటీ విభాగం ఈ.భాస్కర్‌రెడ్డి, మండల కమిటీ ఉపాధ్యక్షులు నాగరాజు, వీరాంజినేయులు, ప్రధాన కార్యదర్శులు రామలింగారెడ్డి, తాజుద్దీన్, సురేంద్రరెడ్డి, గోవింద్‌రెడ్డి, కార్యదర్శులు జయరాం నాయుడు, పార్థసారథిరెడ్డి, నయూంబాషా, వెంకటరమణ, తిప్పన్న, కుమార్ నాయుడును పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, షామీర్ బాషా, సర్పంచులు గోవిందు, వెంకటరమణ, గోవర్ధన్‌రెడ్డి, ఆనంద్ రెడ్డి, మోహన్ నాయక్, రామసుబ్బారెడ్డి, వెంకటరంగారెడ్డి, మధుసూదన్‌నాయుడు, హనుమంతరెడ్డి, గంగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

ధర్మవరం రూరల్: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కోటా స్కూల్ వద్ద సీఐటీయూ నాయకులు జెండా ఆవిష్కరించారు. మండల కన్వీనర్ జేవి రమణ కోకన్వీనర్లు అయూబ్‌ఖాన్, ఆదినారాయణ తదితరులు మాట్లాడుతూ కార్మిక సమస్యలపై సీఐటీయూ నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. నాయకులు ఎస్. హైదర్‌వలి, ఎ.మారుతి, చంద్రకళ, పోతక్క, బాబు, చెన్నకేశవులు, ఓలప్ప, రమణమ్మ, బొగ్గు నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం యూనియన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీఎల్ నరసింహులు మాట్లాడుతూ 1970 మే 30 వతేదిన సీఐటీయూ ఏర్పడిందన్నారు. నాటి నుంచి కార్మికుల సమస్యలపై పోరాడుతోందన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నేతలు మాబున్నీషా, తిరుపాల్, లక్ష్మన్, సీఐటియూ నాయకులు జగన్మోహన్, బాబ్జాన్, రామాంజనేయులు, రఫి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓడీచెరువు: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక వాటర్ ట్యాంకు వద్ద యూనియన్ నాయకులు జెండా ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు వి.వి.రమణ, మండల కన్వీనర్ కుళ్లాయప్ప, నాయకులు అంజనప్ప,నాగేంద్ర, మాబాషా, సూరి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీసత్యసాయి తాగునీటి సంపువద్ద నాయకులు ఎర్రజెండా ఆవిష్కరించారు. సీఐటీయూ కో కన్వీనర్ పీ.నారాయణ, సత్యసాయి కార్మికులు ఆర్వేటి ప్రసాద్, నెట్టెం తిరుపాల్, సాకే లక్ష్మీనారాయణ, పీఎండీ మధు, కప్పల నవీన్‌కుమార్, గుజ్జల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



కొత్తకోటలో మంజునాథ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: అధైర్యపడొద్దు అండగా ఉంటామని మాజీ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బాధితులకు సూచించారు. శుక్రవారం ఆయన వివిధ కారణాలతో మృతి చెందిన, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వైఎస్సార్‌సీపీ నేతలు, సానుభూతిపరుల కుటుంబాలను పరామర్శించారు. కొత్తకోటలో ఇటీవల పెద్ద ఈరప్ప భార్య చిన్నాగమ్మ, రామాంజి భార్య శ్రీలత, కేశవయ్య భార్య కృష్ణమ్మ, మంగలి కేశప్ప కుమారుడు గణేష్, నాగరాజు మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామంలో ప్రమాదంలో కాలు విరిగిన మంజునాథ్‌ను పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన యర్లంపల్లికి చెందిన నాగేంద్ర కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న చింతలయ్యగారిపల్లికి చెందిన రవి, చెన్నమ్మ, చుక్కలూరుపల్లికి చెందిన సూర్యనారాయణరెడ్డి తల్లి లక్ష్మీదేవమ్మ, కింకిరివాండ్లపలికి చెందిన నారాయణరెడ్డి, నాగరాజు, కొండాపురానికి చెందిన పుల్లారెడ్డి భార్య శాంతమ్మను పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో మృతి చెందిన గోకివారిపల్లికి చెందిన వెంకటనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇదే గ్రామానికి చెందిన రత్నమ్మ, నారాయణస్వామి, రామాంజనేయులు, బైక్ ప్రమాదంలో గాయపడిన నరసింహారెడ్డి, ప్రమాదంలో గాయపడిన సాయికుమార్ కలిసి ఆరోగ్యస్థితిని తెలుసుకున్నారు. మారాలలో ప్రమాదంలో మృతి చెందిన నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్తకోట కేశప్ప,ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఉండ్ల కిష్ట, గోకివారిపల్లి సర్పంచ్ గోవిందరెడ్డి, సీనియర్ నేతలు విజయారెడ్డి, పుల్లారెడ్డి, వెంకట చౌదరి,జగన్‌మోహన్‌రెడ్డి, యూత్ నాయకులు ధర్మాతేజరెడ్డి, రఘు, పతంజలి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఈశ్వర్, రఘు, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కొత్తచెరువు: మండలంలోని తలమర్ల గ్రామానికి చెందిన యం.రామిరెడ్డి(87) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని రామిరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత రెడ్డప్పరెడ్డి, మండల కన్వీనర్ శ్యామసుందర్‌రెడ్డి, రైతు విభాగం మండలాధ్యక్షుడు వి.ఫణీందర్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ వీవీఎస్ శర్మ

పుట్టపర్తి టౌన్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ విజయకుమార్ తెలియజేశారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటకనాగేపల్లిలో పౌర హక్కులు, వివిధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లింగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని పార్థసారథి కాలనీలో శుక్రవారం రాత్రి పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆర్డీఓ వి.వి.ఎస్.శర్మ హాజరై మాట్లాడారు. ప్రజల హక్కులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. సమస్యల మీద అధికారులకు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఏ విధంగా న్యాయం పొందాలి వంటి విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వి.నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ఈశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐదో రోజూ రైతుల నిరసన



నాయకులకు సమస్యను వివరిస్తున్న రైతులు

ముదిగుబ్బ: జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులు పరిహారం కోసం శుక్రవారం ఐదో రోజూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఐదు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా అధికారుల నుంచి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కదిరిలో జరుగుతున్న జిల్లా కిసాన్ మోర్చా విస్తృత స్థాయి సమావేశానికి వెళ్లుతున్న రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార్‌స్వామి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు పరిహారం పెంచేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. నాయకులు సోమల ప్రకాష్‌నాయుడు, చంద్రశేఖర్, శరత్‌కుమార్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, సుదర్శన్, రైతులు హనుమంతు, మునికుమార్, సనత్‌కుమార్, విశ్వనాథ్, నరేష్, రాజేంద్ర, రాజేష్, చంద్ర, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మట్టి, రాయి తవ్వకాలు నిషేధం



కదిరి కొండ వద్ద మట్టి తవ్వకాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ వీవీఎస్ శర్మ

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో ఉన్న కదిరికొండ చుట్టూ మట్టి తవ్వకాలు, రాయి కొట్టడాలను నిషేధించినట్లు ఆర్డీఓ వీవీఎస్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కదిరి కొండ పరిసరాలను పరిశీలించారు. కొందరు మట్టి తవ్వకాలు చేస్తున్న వ్యక్తులను పిలిపించి ఇక్కడ మట్టి తవ్వకాలు, రాయి, బండకొట్టడాలు చేయకూడదన్నారు. మళ్లీ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే రెవెన్యూ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని హెచ్చరించారు. డీటీ ఈశ్వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవు



ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

పుట్టపర్తి టౌన్: పట్టణంలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుట్ సెంటర్లు, దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు తప్పవని శానిటేషన్ అధికారి శివయ్య వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని పలు హోటళ్లు, దుకాణాలు, వారపు సంతలో తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని వ్యాపారులకు జరిమానా విధించారు. శానిటేషన్ అధికారి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడకం పర్యావరణంతోపాటు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇక నుంచి పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ శానిటేషన్ సెక్రటరీ మోహన్, ఉమాశంకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా శనివారం సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ బాలకృష్ణుడు శుక్రవారం తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 15 గ్రామ పంచాయతీల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు 6,800 ఉన్నాయని ఎంపీడీఓ తెలిపారు.

ధర్నా జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

కదిరి టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2న సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు లియాకత్ ఆలీ, మధునాయక్, పవన్ కుమార్, నరసింహులు, రమణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎంఈఓలపై చర్యలు తీసుకోవాలి

పుట్టపర్తి టౌన్: జిల్లాలో కొంతమంది ఎంఈఓలు కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ, రాష్ట్ర కన్వీనర్ నిరంజన్ డీఈఓ కార్యాలయంలో అసిస్టెంట్ ఏడీని కలసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లతోపాటు విద్యార్థులు తల్లిదండ్రులను మభ్యపెట్టి విద్యార్థులను పాఠశాలలో చేరేలా చేస్తున్నారన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యాసామగ్రి అమ్మరాదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో యథేచ్ఛగా విద్యా సామగ్రి అమ్మకాలు జరుగుతున్నా ఎంఈఓలు పట్టించుకోవడంలేదన్నారు. కొన్నిచోట్ల ఎంఈఓలు కొన్నేళ్లుగా పాతుకుపోయారని, అలాంటి వారిని బదిలీ చేయాలని కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



మృతుడు కృష్ణారెడ్డి(ఫైల్)

బత్తలపల్లి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ సోమశేఖర్‌మూర్తి తెలిపారు. వివరాలు.. అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, చియ్యేడు గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి బైక్‌పైఈ ఈనెల5న బత్తలపల్లి నుంచి స్వగ్రామానికి బైక్‌పై బయలుదేరారు. జాతీయ రహదారి నుంచి యర్రాయపల్లి గ్రామానికి రోడ్డు క్రాస్ చేస్తుండగా అనంతపురం నుంచి బత్తలపల్లి వైపు వేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. కృష్ణారెడ్డి(59) పరిస్థితి విషమించడంతో అక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య దేవరపల్లి నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వీధిదీపాల ఏర్పాటు

నల్లచెరువు: ఉబిచర్ల, గొర్లవాండ్లపల్లిలో సర్పంచ్ బికారిసాబ్ ఆధ్వర్యంలో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. పనిచేయని వాటి స్థానంలో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సర్పంచ్‌ను అభినందించారు. పంచాయతీ కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

నేడు చలో వరంగల్

కదిరి అర్బన్: పద్మశ్రీ అవార్డు అందుకుని ఢిల్లీ నుంచి వరంగల్‌కు విచ్చేస్తున్న మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు పెద్దెత్తున తరలిరావాలని మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ శుక్రవారం పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ నగరానికి ఢిల్లీ నుంచి మందకృష్ణమాదిగ వస్తారన్నారు. ఉదయం 10 గంటలకే అందరూ రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలన్నారు.

చెన్నేకొత్తపల్లికి చేరిన సబ్సిడీ విత్తన వేరుశనగ

చెన్నేకొత్తపల్లి: ఖరీఫ్‌లో రైతులకు అందజేసే సబ్సిడీ విత్తన వేరుశనగ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలకు చేరినట్లు ఏఓ ఉదయ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మండలానికి 1,900 క్వింటాళ్లు కేటాయించగా, అందులో ఇప్పటి వరకు 300 క్వింటాళ్ల సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు సరఫరా అయ్యాయని ఆయన తెలిపారు. మండలానికి కే–6 రకం విత్తన వేరుశనగ వచ్చాయని, వీటిని రైతు భరోసా కేంద్రాల్లో భద్ర పరిచినట్లు ఆయన తెలిపారు. విత్తన వేరుశనగ కాయలు 30కిలోల మొత్తం ధర రూ.2,790 కాగా, అందులో సబ్సిడీ పోనూ రైతులు రూ.1,674 చెల్లించాల్సి ఉంటుందన్నారు.

సనాతన ధర్మమే దేశానికి రక్ష

కనగానపల్లి: హిందూ మతంలోని సనాతన ధర్మమే దేశానికి రక్ష అని రోహిత్ కస్యప్ తెలిపాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ కస్యప్ సనాతన ధర్మ పరిరక్షణ జెండా, జాతీయ జెండాలను కావిడికి కట్టుకొని 7 వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తున్నాడు. జాతీయ రహదారి మీదుగా సాగుతున్న పాదయాత్ర శుక్రవారం దాదులూరు సమీపానికి చేరుకుంది. ఈ సందర్భంగా రోహిత్ కస్యప్ మాట్లాడారు. దేశంతో పాటు ప్రపంచ దేశాల్లో పెట్రేగుతున్న ఉగ్రవాద, అరాచక శక్తులు అంతం కావాలని అందరూ కోరుకుంటున్నారన్నారు. దేశంలో హిందూమతంలోని సనాతన ధర్మ పరిరక్షణే దేశాన్ని కాపాడుతుందన్నారు. ఇందుకోసం తాను ఉత్తరప్రదేశ్‌లోని లక్నాపూర్ నుంచి పాదయాత్రను ప్రారంభించి, దేశంలోని అన్ని పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శిస్తూ, కాశీలోని అమర్‌నాథ్ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు.